# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది : 15 అక్టోబర్, 2020.**

## భారీ వర్షాల బాధిత ప్రజానీకాన్ని ఆదుకోవాలి

తీవ్ర వాయుగుండం ఫలితంగా రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తమైంది. ఏడు జిల్లాలలో తీవ్ర నష్టం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం 2 లక్షల ఎకరాలకు పైగా పంటలు దెబ్బ తిన్నాయి. వేలాదిగా ఇళ్ళు పూర్తిగాను, పాక్షికంగాను నష్టపోయాయి. 400 గ్రామాలలో నష్టం వాటిల్లింది. 11 మంది మరణించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల రహదారులు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాలు అంచనా వేయాలి. బాధిత ప్రజలను తక్షణమే ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలి. సహాయక శిబిరాలలో ఉన్న ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి. మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలి. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి. ఇళ్ళు నష్టపోయిన వారికి  శాశ్వత గృహ నిర్మాణానికి పూర్తి సహాయం అందించాలి. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. బాధిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నెలకొల్పి వైద్య సహాయం అందించాలి. విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలి.

రాష్ట్ర ప్రభుత్వం బాధిత ప్రాంతాలను, ప్రజలను తక్షణం ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతోంది.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహాయ, పునరావాసానికి సంబంధించి పూర్తి సహకారం అందించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి